నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 2 జనవరి 2026 12 పేజీలు

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

## - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## - రోడ్డు భద్రతా మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ఈ నెల 01 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందరరేగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన భద్రతా నియమాల పోస్టర్లను జిల్లా సమీక ృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, విద్యార్థుల నుంచి వాహన దారుల వరకూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కార్ల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని పిలుపు ఇచ్చారు. ఓవర్ లోడుతో వాహనాలు వెళ్లకూడదని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో తరలించవద్దని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై అందరికీ అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు వ్యాస, డ్రాయింగ్ పోటీలు నిర్వహించాలని, వివిధ వాహనదారులతో ర్యాలీలు తీయించాలని ఆదేశించారు. రోడ్డు పై వెళ్లే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఇంచార్జి (మిగతా 2లో)





# నూతన సంవత్సరం ప్రజలకు శుభాలు కలగాలి

## - ప్రభుత్వ విప్, శాసన సభ్యులు ఆది శ్రీనివాస్

## - ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని 26 వార్డులో కాంగ్రెస్ నాయకులు సిర్రం ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో, తిప్పాపూర్‌లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులుగా ఎన్నికైన ఆటో యూనియన్ సభ్యులను విప్ ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ రాజన్న భీమేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ప్రతి ఏటా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొంటానని అన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నూతన సంవత్సరంలో మరింత ముందుకు పోవాలని ఆశించారు. ప్రజా ప్రభుత్వంలో కార్మిక ధార్మిక క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లా మరింత అభివ ృద్ధి చెందుతుందని, (మిగతా 2లో)

# భీమేశ్వర స్వామి సేవలో మంత్రి అడ్లూరి

## - స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని గురువారం రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీమేశ్వరాలయానికి విచ్చేసిన మంత్రికి మొదటగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సాదర స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య పూర కుంభంతో (మిగతా 2లో)

# తితిదే ఆలయ నిర్మాణానికి స్థల పరిశీలన

## - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**సూర్య మంథని**

మంథనిలో తిరుమల తిరుపతి దేవాలయం నిర్మాణం కోసం స్థల పరిశీలన చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష మంథని లో టీ.టీ.డి దేవాలయం నిర్మాణం కోసం మంథని శివారులో అనువైన స్థలాలను పరిశీలించారు. అనంతరం లక్కేపూర్ శివారు గూడెంగుట్ట ప్రాంతాన్ని కలెక్టర్ శ్రీ హర్ష సందర్శించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని ప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా మంచి దేవాలయం, కళ్యాణ మండపం నిర్మించేందుకు ప్రతిపాదన సమర్పణ కోసం అనువైన స్థలాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్.డి.ఓ. సురేష్ ,తహసిల్దార్ ఆరిఫోద్దిన్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## - కేక్ కట్ చేసిన సీపీ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొని, పోలీస్ అధికారులు, సిబ్బంది మధ్య కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సిపి గౌష్ ఆలం మాట్లాడుతూ.. 2026 సంవత్సరం పోలీస్ కుటుంబాలందరికీ సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను అందించాలని ఆకాంక్షించారు. శాంతిభద్రతల పరిరక్షణలో గతేడాది అంకితభావంతో పనిచేసిన అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత చేరువవుతూ, మెరుగైన సేవలందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్ అడిషనల్ డిసిపిలు వెంకటరమణ, భీం రావు లతో పాటు ఏసీపీలు, సిఐలు, ఆర్ఎస్ఐలు,కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిబ్బంది అందరూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# సమస్యలను ధైర్యంగా సాధించాలన్నదే గీతా సారం

## - విద్యార్థులకు భగవద్గీత పుస్తకాల పంపిణీ

**సూర్య, హుజురాబాద్ రూరల్**

మానవులు తమకు ఎదురైన సమస్యలను ధైర్యంగా సాధించాలన్నదే భగవద్గీత సారమని, సర్వ మానవ జాతి ఆనందం, సుఖశాంతులు సంతృప్తితో జీవించాలన్నదే భగవద్గీత ఉద్బోధిస్తుందని పలువురు వక్తలు అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సద్గురు వేద భారతి విద్యాపీఠం ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో హుజురాబాద్ తహశీల్దార్ జక్కని నరేందర్ మాట్లాడుతూ... భగవద్గీత సకల వేదాల సారమని, భగవంతుని గుణం, ప్రభావాలను వివరిస్తుందని, ఇది నిరూపమాన గ్రంథం అని అన్నారు. గీతా పఠనం ద్వారా ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు జ్ఞాన సమపార్జన లభిస్తుందని, తన కర్తవ్యాలను గుర్తించే విధంగా చేస్తుందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య మాట్లాడుతూ జ్ఞానం ద్వారా పిల్లల అభివృద్ధి చెందుతారని, సనాతన ధర్మం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన




ఉండాలని అన్నారు. కురుక్షేత్ర యుద్ధ సమయంలో కృషుడు అర్జునుడికి చెప్పిన భగవద్గీత కేవలం ఒక మతానికి సంబంధించింది కాదని, విశ్వ మానవ కళ్యాణానికి దోహదం చేస్తుందన్నారు. మన దేశం ప్రపంచంలో సాంస్కృతిక విజ్ఞాన పరంగా శాస్త్ర రంగాలలో మేటిగా ఉండడానికి ఇది తోడ్పడుతుందని అన్నారు. ఎంఈఓ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ జీవితంలో మనిషి తాను సాధించడానికి ఏం చేయాలో... ఎలా కష్టపడాలో... ధైర్యంగా... ఆలోచనపరంగా ఎలా ఉండాలో భగవద్గీత వివరిస్తుందన్నారు. గీత పఠనంతో మానవులలో సత్ప్రవర్తన పరివర్తన కలుగుతుందన్నారు. వేద భారతి ట్రస్ట్ ఫౌండర్ కూర్మాచలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భగవద్గీత ఒక వర్గానికి చెందింది కాదని, ప్రపంచంలోని మానవులు పరివర్తన చెందడానికి సూచించే అనేక విలువైన భాష్యాలు ఉన్నాయన్నారు. ప్రజల్లో నైతికత, కర్తవ్యం పట్ల బాధ్యత పెంపొందిస్తుందన్నారు. కృషుడు గీతలో చెప్పినట్లుగా మనిషి తనకు చేతనైన జ్ఞానాన్ని గాని, సహాయాన్ని గాని ఇతరులకు చేయాలని సూచించాడని, దానికి అనుగుణంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. ట్రస్టు ద్వారా పిల్లల జ్ఞానాన్ని పెంచడానికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా భగవద్గీతలోని పలు శ్లోకాలను ద్రాక్షతాయి పూజిత, అవంతి, శ్రీవల్లి, తేజస్వి, శ్రీవాణి లు పఠించారు. ఈ కార్యక్రమంలో సింగాపూర్ గ్రామ సర్పంచ్ కాలువల సంపత్, ఉప సర్పంచ్ నారాయణ రెడ్డి, తుమ్మనపల్లి సర్పంచ్ రవీందర్ రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ రావు, కార్యదర్శి కోలా రామచంద్రా రెడ్డి, సమ్మిరెడ్డి, రాంప్రసాద్, రుక్మాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలనలో పారదర్శకతకు 'మేరీ పంచాయతీ' యాప్

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలో పంచాయతీ ఎన్నికల కోలాహలం ముగియడంతో పల్లెల్లో కొత్త పాలన ప్రారంభమైంది. గ్రామాభివృద్ధి బాధ్యతలు కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులపై ఉన్నాయి. ప్రభుత్వాల నుంచి గ్రామాలకు చేరే నిధులు సక్రమంగా వినియోగమవుతున్నాయా లేదా అన్నది తెలుసుకోవడం ఓటర్ల ప్రాథమిక హక్కు. ఈ నేపథ్యంలో గ్రామ పాలనలో పారదర్శకత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం 'మేరీ పంచాయతీ' యాప్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. సాధారణంగా గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు, స్టేట్ ఫైనాన్స్ నిధులు, గ్రామపంచాయతీ ఆదాయాలు, ఉపాధి హామీ పథకం నిధులు వంటి రూపాల్లో భారీ మొత్తంలో నిధులు వస్తుంటాయి. ఈ నిధులు డ్రైనేజీలు, సిమెంట్ రోడ్లు, వీధి దీపాలు వంటి అభివృద్ధి పనులకు





ఎలా ఖర్చవుతున్నాయన్న అంశంపై గతంలో అనేక ఆరోపణలు వచ్చాయి. ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టే ఉద్దేశంతో 'మేరీ పంచాయతీ' యాప్‌ను రూపొందించారు. ఈ యాప్ ద్వారా గ్రామానికి వచ్చిన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ప్రజలు సులభంగా తెలుసుకునే వీలుంది. గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేయాలని, తర్వాత రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామపంచాయతీని ఎంపిక చేసుకుంటే సంబంధిత వివరాలు కనిపిస్తాయి. నిధుల కేటాయింపు, వ్యయ వివరాలతో పాటు క్షేత్రస్థాయిలో చేపట్టిన పనుల ఫోటోలు కూడా యాప్‌లో అందుబాటులో ఉంటాయి. యాప్‌లో చూపిన పని వాస్తవంగా జరగకపోతే లేదా నిధుల దుర్వినియోగం జరిగిందని అనుమానం కలిగితే... అదే యాప్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం కల్పించారు. దీంతో సామాన్యుడికే గ్రామ పాలనను పర్యవేక్షించే అధికారం లభిస్తోంది. గ్రామ పాలనలో పారదర్శకత కోసం ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని నిపుణులు చెబుతున్నారు. మానకొండూర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామస్థుడు 'మేరీ పంచాయతీ' యాప్ పై అవగాహన పెంచుకుని గ్రామ వికాసంలో భాగస్వాములు కావాలని సామాజిక విశ్లేషకులు కోరుతున్నారు.

# ఇన్ సెట్ ఎంట్రన్స్ లో మొదటి ర్యాంకు సాధించిన డాక్టర్ సాయి ప్రీతం

## - ఎంసిహెచ్ యూరాలజీలో సీటు

**సూర్య, హుజురాబాద్**



వైద్య, విద్య పిజీ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే ఇన్ సెట్ ఎంట్రన్స్ టెస్ట్ లో మొదటి ర్యాంకు సాధించి న్యూఢిల్లీలోని ఎయిమ్స్ వైద్య కళాశాలలో హుజూరాబాద్ కు చెందిన డాక్టర్ సీరంశెట్టి సాయి ప్రీతం సీటు సాధించాడు. దేశవ్యాప్తంగా వైద్య, విద్య పీజీ కోర్సుల్లో సీటు సాధించడం కోసం నిర్వహించే ఇన్ సెట్ ఎంట్రన్స్ లో మొదటి ర్యాంకు సాధించి న్యూఢిల్లీలోని ఎయిమ్స్ లో ఎంసిహెచ్ యూరాలజీలో హుజురాబాద్ డాక్టర్ సాయి ప్రీతం సీటు సాధించాడు. పట్టణానికి చెందిన పిల్లల వైద్యుడు డాక్టర్ సి. భాస్కర్ కుమారుడైన డాక్టర్ సాయి ప్రీతం ఎంబిబిఎస్ న్యూ ఢిల్లీలోని ఎయిమ్స్ లో చదివాడు. అనంతరం ఎమ్.ఎస్ జనరల్ సర్జరీ విభాగంలో ఎయిమ్స్ లోనే పూర్తి చేశాడు. అనంతరం ఇటీవల జరిగిన ఇన్ సెట్ ఎంట్రెన్స్ ద్వారా ఎంసిహెచ్ యురాలజీలో న్యూఢిల్లీలోని ఎయిమ్స్ లో సీటు పొందాడు. కాగా సాయి ప్రీతం హుజూరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ సి. వీరయ్య మనవడు. పట్టణానికి చెందిన సాయి ప్రీతం కు న్యూఢిల్లీ ఎయిమ్స్ లో సీటు రావడం పట్ల సాయి ప్రితం ను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు, మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు, పలువురు విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా అయ్యప్ప పడిపూజ, సత్యనారాయణ వ్రతం

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో గురువారం అయ్యప్ప నామస్మరణతో భక్తిశ్రద్ధలు వెల్లివిరిశాయి. శంకరపట్నం మండల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ వ్యాపారవేత్త తణుకు ప్రభాకర్ - నాగమణి దంపతుల నివాసంలో అయ్యప్ప పడిపూజతో పాటు సత్యనారాయణ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే వ్యాపారవేత్తలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజల అనంతరం ప్రసాద వినియోగం జరిగింది. భక్తుల శ్రద్ధాభక్తులతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

(మొదటి పేజి తరువాయి)

కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. రోడ్లపై బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, వాటి నివారణకు ఆర్ అండ్ బీ శాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి డ్రైవింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదకర మూలమలుపుల వద్ద సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఎంవీఐ వంశీధర్, పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్, ఏ ఎంవీఐలు రజనీదేవి, పృథ్వీరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం ప్రజలకు శుభాలు కలగాలి

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం నేతన్నలకు చేతినిండా పని కల్పిస్తుందన్నారు. 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నా%శీ% అని, సుదీర్ఘ కాలం నుండి ప్రజలు ఎదురు చూస్తున్న రోడ్డు వేడేల్పు పనులు చేస్తున్నామని తెలిపారు. రైతులకు సాగు నీరు అందిస్తున్నామని, మల్కపేట రిజర్వాయర్ నుండి నిమ్మపల్లి వరకు సాగు నీరు అందిస్తున్నామన్నారు. శ్రీ పాదఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందిస్తున్నామని, కలికోట సూరమ్మ చెరువు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. కుడి ఎడమ కాల్వ నిర్మాణం కోసం భూ సేకరణకు 45 కోట్లు మంజూరు చేసి రైతులకు అందిస్తున్నామని, తద్వారా మేడిపల్లి బీమారం కథలాపూర్ మండలంలో 40 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. నూతన సంవత్సరంలో నియోజవర్గలో అభివృద్ధి సంక్షేమం మరింత ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

# భీమేశ్వర స్వామి సేవలో మంత్రి అడ్లూరి

(మొదటి పేజి తరువాయి)

స్వస్తి పలికారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచన మండపంలో మంత్రికి ఆశీర్వచనం అందించి స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# గ్రామపంచాయతీలో నూతన సంవత్సర వేడుకలు

**సూర్య గన్నేరువరం**



గునుకుల కొండాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో నూతన సంవత్సరం సందర్భంగా సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, ఉపసర్పంచ్ ఎన్. రాజు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సెక్రటరీ, సిబ్బంది, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతూ, త్వరలో గ్రామపంచాయతీ భవనం మరియు మహిళా భవనాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

# హుజురాబాద్ మున్సిపాలిటీ ఓటరు ముసాయిదా విడుదల

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా గురువారం హుజురాబాద్ మున్సిపాలిటీ 30 వార్డుల ఓటర్ల జాబితా ముసాయిదాను విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని మొత్తం 30 వార్డులకు సంబంధించిన చిత్తు ఓటరు ముసాయిదాను తయారు చేసి ప్రకటించడం జరిగిందని అన్నారు. ప్రకటించిన జాబితాలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే ఈనెల 5వ తేదీలోగా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ బి. కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 2 జనవరి 2026



# ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు

### - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

### - జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే కేక్ కట్ చేసి, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బంది,మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,సరికొత్త ఆలోచనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని 2026లో ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా పోలీస్ సేవలు



అందిస్తామని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ, సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.నూతన సంవత్సరంలో పోలీస్ శాఖ జిల్లాలో నేరాల రేటును తగ్గించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటుందని, మహిళా, బాలల రక్షణ, మహిళలు, పిల్లల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ, నివారణా చర్యలు చేపట్టడంతో పాటు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేస్తామని వెల్లడించారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల సేవలో అంకితభావంతో పనిచేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్ర చారి, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ సేవే... మాధవ సేవ...!

### - మా అనాథ వృద్ధాశ్రమానికి ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థులు రూ. 15 వేల నిత్యవసర సరుకులు వితరణ

**సూర్య గంభీరావుపేట**

మానవసేవే మాధవసేవ అని భావించి ఉన్నంతలో తోటి వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో...గంభీరావుపేట మండల కేంద్రం లోని. ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు తమ మంచి మనసు చాటుకున్నారు.నూతన సంవత్సరం పురస్కరించుకొని మా అనాధ అభాగ్యుల వృద్ధాశ్రమానికి రూ.15 వేల విలువైన నిత్యావసర సరుకులు,బియ్యం వితరణచేశారు. విద్యార్థులు గత 10 సంవత్సరాలుగా నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటూ తమ కిడ్డీ బ్యాంకు యొక్క డబ్బును జనవరి 01న వృద్ధాశ్రమానికి వితరణ చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి వృద్ధాశ్రమాల అవసరం లేకుండా చేయడం



కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు పాఠ్యాంశాలే కాకుండా సామాజిక సేవ, సహాయం గురించి అవగాహన కల్పించడానికి కొరకు ఇటువంటి కార్యక్రమాన్ని మా పాఠశాల విద్యార్థుల చేత నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు విజయవంతం చేసినందుకు చాలా సంతోషంగా ఉన్నదన్నారు.మా వృద్ధాశ్రమ నిర్వాహకులు, సేవారత్న మల్లు గారి నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ... చిన్న వయసులోనే విద్యార్థులు సామాజిక సేవ కార్యక్రమాల పట్ల అభిరుచి కలిగి వృద్ధుల పట్ల సేవ, సహాయం చేయుటలో తమ పాత్రను గొప్పగా నిర్వహించడానికి ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహిస్తున్న తీరు అభినందనీయమని ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కొనసాగించాలని, పిల్లల్లో మానసిక స్థైర్యం,సేవ, నిబద్ధత ఉండాలని అది వారి అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చేపూరి కిషన్, వంతుల వారి పద్మజ,చాత్రబోయిన దేవరాజు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర్నపల్లి మండల కేంద్రంలో మహా పడిపూజ...

**సూర్య వీర్నపల్లి02**

వీర్నపల్లి మండల కేంద్రంలో గురువారం అయ్యప్ప స్వాములు మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకలు చేశారు.అనంతరం భక్తుల



సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రసాదం స్వీకరించారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో బిజెపి రాష్ట్ర నాయకులు అన్నల్దాస్ వేణు ముద్రించిన 2026 సంవత్సరం క్యాలెండర్ను ఆవిష్కరించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 23 వార్డు అంబికనగర్లో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులతో బీజేపీ రాష్ట్ర నాయకులు అన్నల్ దాస్ వేణు 2026 క్యాలెండర్ ఆవిష్కరణను పెద్దమనుషుల సమక్షంలో ఆవిష్కరించారు. 2026 సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో తులతూగాలని వేణు పిలుపునిచ్చారు.



## పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఈ నెల 3వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కొండగట్టు



పర్యటనను విజయవంతం చేయాలని సిరిసిల్ల నియోజకవర్గ జనసేన పీఓసీ పెంటల మహేష్ కోరారు.సిరిసిల్లలో విలేకరుల సమావేశంలో పెంటల మహేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పర్యటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.కొండగట్టు ఆలయ అభివృద్ధి కోసం టీటీడీ నుండి నిధులను మంజూరు చేయించి అట్టి పనుల శంకుస్థాపన కోసం ఈ నెల 3వ తేదీన పవన్ కళ్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టుకు వస్తున్నారని ఆ కార్యక్రమంలో సిరిసిల్ల నుండి అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొని పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## వినతి పత్రం అందజేత

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి ఎంపీడీవో కార్యాల యంలో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు ఐదు నెలల పెండింగ్ జీతాలను వెంటనే ప్రభుత్వం



విడుదల చేయాలని ఎంపీడీవో లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కుటుంబం సైతం సరిగా గడవడం లేదని, దయతలిచి ఐదు నెలల వేతనాలు ఇప్పించాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో దేవయ్య,ఆకునూరి రాజు,కనకరాజు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్లకు యువత సన్మానం

**సూర్య బోయినపల్లి**

మండలం తడగొండ నూతన గ్రామ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ చేపూరి వెంకటేష్ ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో



సన్మానించి బొకే అందజేసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యువనాయకులు. యువతకు అందుబాటులో ఉంటూ మీ భవిష్యత్తుకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమీర్ సోను, వివేక్, రవి, తిరుపతి, చిన్ను, ఉయ్యాల నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య వేములవాడ**

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆరె



రాజు, ఉపాధ్యక్షుడిగా లాలశంకర్, క్యాషియర్గా చొక్కాల రాజయ్య, ముఖ్య కార్యదర్శిగా పిట్టల బాబు, కార్యదర్శిగా ఆరె లక్ష్మణ్, సలహాదారునిగా చొక్కాల అనిల్,పెద్దమ్మ గుడి చైర్మన్గా ఆరె అనిల్, ఉపాధ్యక్షుడిగా కర్నాల గంగాధర్, సలహాదారులుగా లాల భద్రయ్య, గంగు సురేష్, గుమ్మడి భాస్కర్, చొక్కాల విజయ్లను గురువారం ముదిరాజ్ సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. సంఘంతో పాటు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం సభ్యులు మీడియాకు తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఐక్యమత్యంతో ముందుకు వెళ్తామన్నారు. నూతన కార్యవర్గం నూతన సంవత్సరం రోజున ఏర్పడడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముదిరాజ్ సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సంఘం సభ్యులు నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మండల కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

### - కోడె శ్రీనివాస్ అధ్యక్షుడిగా ఏకగ్రీవం

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల కురుమ సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా కోడె శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షులు శీల కనకబీరయ్య,క్యాషియర్ కాంతుల ఎల్లం,సెక్రటరీ కంతుల రాజు,కార్యదర్శి శీల చిన్న ఎల్లయ్య,సహాయ కార్యదర్శి గంగాల రాజమల్లయ్య ఎన్నికైనారు.వారు మాట్లాడుతూ... సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నారు.

## కొత్తపల్లి మీదుగా బస్సులు నడపాలని ఎంపీకి వినతి

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం కొత్తపల్లి మీదుగా దుబ్బాక డిపో నుండి కామారెడ్డి వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు కొత్తపల్లి సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ గ్రామస్తులతో కలిసి గురువారం వినతి పత్రం అందజేశారు. బస్సులు రాక విద్యార్థులు పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ వెంటనే స్పందించి సిద్దిపేట డిఎంతో ఫోన్లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సురేందర్ రెడ్డి, చర్ల శ్రీనివాస్, రంజిత్, రవి, శ్రావణ్ యాదవ్,జిల స్వామి, దేవా గౌడ్, అన్వేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.



# హత్య కేసులో ఆరుగురికి జీవిత ఖైదు

**- ఒక్కొక్కరికి 10,000 జరిమాన - నేరం చేసిన ఎవరైనా శిక్ష నుండి తప్పించుకోలేరు**

**- జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

సూర్య జగిత్యాల

రాచర్ల పవన్ కుమార్ (40) అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను పెట్రోలు పోసి నిప్పంటించి హత్య చేసిన కేసులో, 6 గురు నిందితులకు జీవిత ఖైదు శిక్షతో పాటు ఒక్కొక్కరికి పది వేల రూపాయల జరిమానా విధిస్తూ జగిత్యాల ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎస్.నారాయణ తీర్పు వెలువరించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ లోని అల్వాల్‌కు చెందిన రాచర్ల పవన్ కుమార్ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగించేవాడు. అతనికి 11 సంవత్సరాల క్రితం జగిత్యాల పట్టణానికి చెందిన క్రిష్టవేణితో వివాహం జరిగింది. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వివాహానంతరం కుటుంబ కలహాలు తలెత్తి, ఇరు కుటుంబాల మధ్య తీవ్ర వివాదాలు కొనసాగుతుండేవి. ఈ క్రమంలో క్రిష్టవేణి సోదరుడు జగన్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ మరణానికి పవన్ కుమారే కారణమని అనుమానించిన క్రిష్టవేణి కుటుంబ సభ్యులు అతనిపై పగ పెంచుకున్నారు. ఈ నేపథ్యంలో, వివాదాలు సర్దుబాటు చేసుకునేందుకు భార్యను తీసుకువచ్చే ఉద్దేశంతో పవన్ కుమార్ 2020 నవంబర్ 28న హైదరాబాదు నుండి బల్వంతాపూర్ గ్రామ శివారులోని ఆశ్రమానికి వెళ్లాడు.



ముందస్తు ప్రణాళిక ప్రకారం పవన్ పై భార్య క్రిష్టవేణి, పెద్ద బావమరిది విజయ్, చిన్న బావమరిది భార్య సుమలత, వారి తల్లి ప్రమీలతో పాటు మరికొందరు కలిసి పవన్ కుమార్‌ను ఆశ్రమంలోని ఒక గదిలో బంధించి, పెట్రోలు పోసి నిప్పంటించి హత్య చేయడం జరిగింది. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు మల్యాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్లు కిషోర్, రమణమూర్తిలు కేసును దర్యాప్తు చేసి హత్య కు పాల్పడిన 7 గురు నిందితులు ఎ1 రాపర్తి సుమలత ఏ రాపర్తి శ్రీ లక్ష్మి, A2 విజయ్ కేసు నమోదు అయన తర్వాత చనిపోయాడు, ఎ3 రాచర్ల కృషవేణి, ఎ4 రాపర్తి ప్రమీల ఏ రాపర్తి లక్ష్మి, ఎ5 రాందేని స్వరూప, ఎ6 రాపర్తి గంగాభవాని, ఎ7ఉప్పు నిరంజన్ రెడ్డిలను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట గా, బుధవారం సాక్ష్యాధారాలను సమగ్రంగా పరిశీలించిన జడ్జి నారాయణ నిందితులపై నేరం రుజువైనట్లు నిర్ధారించి జీవిత ఖైదు శిక్షతో పాటు ఒక్కొక్కరికి పది వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలీసులు ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్‌లో నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ మల్లేశం, దర్యాప్తు అధికారులుగా ఇన్స్పెక్టర్లు కిషోర్, రమణ మూర్తి, సి ఎం ఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ హరీష్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ రాజు నాయక్, కిరణ్ కుమార్‌లు కోర్టుకు కీలకమైన సాక్ష్యాధారాలను సమర్పించి నిందితులకి శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం - 2026

**- గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

సూర్య జగిత్యాల అర్బన్ 03



కలెక్టరేట్లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం-2026 (రోడ్ సేఫ్టీ మంత్ -2026) ప్రారంభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ గురువారం ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు జాతీయ భద్రత మాసోత్సవం-2026 గోడ పత్రిక ఆవిష్కరిస్తూ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రయాణికుల భద్రతతో పాటు తమ స్వంత భద్రత కోసం డ్రైవర్లు, కండక్టర్లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో అవగాహన క్రమశిక్షణ ఎంతో కీలకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్. లత, బి. రాజ గౌడ్, జిల్లా రవాణా శాఖ అధికారులు, డిపో మేనేజర్, ఏ.ఎం.టి, డిపో సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు ముస్లిం సోదరుడి అన్న ప్రసాదం

**- మత సామరస్యాన్ని చాటుకున్న పాషా**

సూర్య మెట్‌పల్లి



మతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేశాడు ఓ ముస్లిం సోదరుడు. పట్టణంలోని అయ్యప్ప స్వామి సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసి, అందరికి ఆదర్శంగా నిలించాడు పట్టణానికి చెందిన మహ్మద్ ఖుతుబొద్దీన్ పాషా. సుమారు 25 మంది స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. స్వయంగా అయ్యప్పలకు వడ్డించి తాను భిక్షను తిని మత సామరస్యాన్ని చాటి అందరికి ఆదర్శంగా నిలిచాడు. మతాలను పక్కనపెట్టి ఖుతుబొద్దీన్ పాషా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని అయ్యప్ప స్వాములు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే అయ్యప్ప మాలధారణ సమయంలో ముస్లిమ్ సోదరులు ఎవరో ఒకరు ముందుకు వచ్చి అయ్యప్పలకు అన్నదానం చేస్తున్నారని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. పాషా మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేయించడం చాలా సంతోషంగా ఉన్నదని తెలిపారు. భారత దేశంలో అన్ని మతాలను గౌరవించే సంప్రదాయం ఉన్నదని. ఆ సంప్రదాయాన్ని చూడగొట్టేందుకు కొన్ని చీడపురుగులు వేచియున్నాయని ఇలా మతాలకతీతంగా సోదర భావంతో కలసి మెలసి ఉన్నట్లయితే చీడపురుగులను తరిమి కొట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దీక్ష పరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలకు టీవీనీ బహుకరించిన జగిత్యాల లయన్స్ క్లబ్

సూర్య మేడిపల్లి




మండలంలోని కొండాపూర్ గ్రామం ప్రాథమిక పాఠశాలకు జగిత్యాల లయన్స్ క్లబ్ సభ్యుడు గ్రామ నివాసి గుండేటి మురళి, విజయలు 43ఇంచ్‌ల టీవీని గురువారం రోజు బహూకరించారు. ఈ సందరరేగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వడ్లగట్ల శంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించడం ద్వారా విద్యార్థుల మధ్య పోటీ తత్వం పెరిగి విద్యార్థులు విద్యా పట్ల ఎదగడానికి డిజిటల్ టీవీ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి యాగండ్ల సంజన, ఉప సర్పంచ్ శ్రీమతి అనుమల్ల లక్ష్మి, లయన్స్ క్లబ్ జనరల్ సెక్రెటరీ గుండేటి గంగాధర్, కోశాధికారి సామర్ల శ్రీహరి, డీసీఎంసీ తాటిపాముల వినోద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, సిఆర్పి చింతకింది చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

సూర్య జగిత్యాల ప్రతినిధి

జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ హాజరై కేక్ కట్ చేసి జిల్లా అధికారులకు, ఉద్యోగస్థులకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో జిల్లా అధికారులు ఉద్యోగస్థులు పరస్పర సహకారంతో విజయవంతం అయ్యామని తెలిపారు. అదే ఉత్సాహంతో 2026 సంవత్సరంలో కూడా పనిచేసే జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అందరు యోగ, వ్యాయామం, ఉదయం నడక చేయాలని ప్రతిరోజు తీసుకునే ఆహారం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొత్త సంవత్సరంలో అందరికి శుభం కలగాలని, ఆరోగ్యంగా ఉండాలని, ఆయా రంగాల్లో మరింత ఉన్నత స్థానాలకు ఆశించారు. ఈ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్. లత, బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, జిల్లా అధికారులు, ఉద్యోగస్థులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పెన్షనర్ల డైరీలను ఆవిష్కరించిన కలెక్టర్

సూర్య జగిత్యాల ప్రతినిధి

తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ రూపొందించిన 2026 డైరీలను కలెక్టర్ సత్య ప్రసాద్‌ఆ విష్కరించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్లో కలెక్టర్ సత్యప్రసాద్ కు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పెన్షనర్స్, సీనియర్ సిటీజేన్లు కలిసి పుష్పగుచ్ఛాలు,మెమోంటో లు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము, ఎమ్.డి. యాకూబ్, అశోక్ రావు,ప్రకాష్ రావు, సత్యన్నారాయణ, దుబ్బేశం,కట్ట గంగాధర్,సంజీవ రావు, జాఫర్,యాకూబ్ హుస్సేన్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో మ్యాథమెటిక్స్ మేళ

సూర్య మేడిపల్లి

మండలంలోని కొండాపూర్ గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మ్యాథమెటిక్స్ మేళ ను నిర్వహించారు. ఈ మేళా ను మండల విద్యాధికారి ఆకుల లక్ష్మి నరసయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గణితంకు సంబంధించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్తార్ ఖలీద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు వేణుగోపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రదర్శించిన 60 ప్రద ర్శనలు వీక్షించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఆకుల లక్ష్మి నరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు తయారుచేసిన గణిత ప్రాజెక్టులు ఉన్నతంగా తయారు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి చింత గింది చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సర్పంచ్‌ను కలిసిన ఎస్సి సంక్షేమ వసతి గృహ విద్యార్థులు

సూర్య జగిత్యాల ప్రతినిధి



జగిత్యాల జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి రాజకుమార్ సూచన మేరకు సమీకృత సంక్షేమ బాలుర వసతి గృహ విద్యార్థులు సమీప మల్యాల సర్పంచ్ బొట్ల జయప్రసాద్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కట్టం వినయ్, కార్యదర్శి శ్రీకాంత్, వసతి గృహ సంక్షేమ అధికారి పీ.లక్ష్మీ నర్సయ్య, సిబ్బంది శ్రీకాంత్ వార్డు సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చొరవతో పలు దేవాలయాలకు ధూప దీప నైవేద్యం పథకం నిధులు మంజూరు

**సూర్య మంథని**

మంథని నియోజకవర్గంలోని 24 దేవాలయాలకు గురువారం(డిడిఎన్ఎస్) ధూప దీప నైవేద్యం పథకాన్ని దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మంజూరు చేశారు. మంథని నియోజక వర్గం లోని పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల లోని పలు దేవాలయాలకు సంబంధించిన ధూప దీప నైవేద్యాలు పథకం మంజూరు చేయా లని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దేవాదా య శాఖ మంత్రి కొండా సురేఖను కోరగా వెంటనే మంథని నియోజకవర్గంలోని 24 దేవాలయాలకు గురువారం (డిడిఎన్ఎస్) ధూప దీప నైవేద్యం పథకం మంజూరు చేశారు. మంజూరు చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మంథని నియోజకవ ర్గంలో చాలా పురాతన ప్రసిద్ధ పుణ్యక్షే త్రాలుగా ఉన్న దేవాలయాలను అభివృద్ధి చేయాలని, ప్రత్యేక నిధులు మంజూ రు చేయాలని మరియు మంథని నియోజకవర్గంలోని చాలా దేవాలయాలు ధూప దీప నైవేద్యం పథకం మంజూరు లేక ఉన్నాయని వీటిని కూడా పరిశీలించి మంజూరు చేయాలని కోరుతున్నట్లు



శ్రీధర్ బాబు తెలిపారు. మంథని నియోజకవర్గంలో ధూప దీప నైవేద్యం పథకం కింద 24 దేవాలయాలకు మంజూరుకు కృషిచేసిన మంత్రి శ్రీధర్ బాబు కు మరియు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు సంబం ధించిన ధూప దీప నైవేద్య పథకం మంజూరైన గ్రామాల ప్రజలు, అర్చకులు, ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బెంచ్ రెస్ట్ షూటింగ్ లో జాతీయ పథకం సాధించిన క్రీడాకారిణి సాయి ప్రణవి

**- సాయి ప్రణవి విజయం మండలానికి గర్వకారణం - మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తమిళనాడు రిం ఫైర్ అండ్ ఎయిర్ ఫైల్స్ బెంచ్ రెస్ట్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఫస్ట్ ఓపెన్ నేషనల్ మల్టీ టార్గెట్ స్పోర్ట్ ఛాంపియన్షిప్ 2025 బెంచ్ రెస్ట్ షూటింగ్ లో కాల్వ శ్రీరాం పూర్ మండలం మీర్జంపేట గ్రామానికి చెందిన ఎలగందుల శేఖర్ మాధురి దంపతుల కుమార్తె ఎలగందుల సాయి ప్రణవి కాంస్య పథకం సాధించడం మండలానికి గర్వకారణమని కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ప్రాంగణంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ ల ఆధ్వర్యంలో క్రీడాకారిణి సాయి ప్రణవి ని, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి స్వీటు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుండి



జాతీయస్థాయిలో విజయం సాధించి మండ లానికి మరియు రాష్ట్రానికి గొప్ప పేరు తీసుకొచ్చినందుకు అభినందించారు. అలాగే విద్యార్థి దశ నుండి క్రీడల పట్ల ఆసక్తి చూపెడితే భవిష్యత్తులో క్రమశిక్షణ కలిగిన వ్యక్తులుగా ఎదుగుతారని యువత చెడుదోవ పట్టకుండా వారికి నచ్చిన క్రీడలో నైపుణ్యం సాధించి వివిధ పోటీల్లో పాల్గొని విజయం సాధిస్తే రాబోవు కాలంలో తెలంగాణ ప్రభుత్వంలో కోటాలో కూడా ప్రభుత్వ ఉద్యోగం పొందే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడాకారిణి సాయి ప్రణవి మండల కేంద్రంలోని వేద వ్యాస హై స్కూల్ పూర్వ విద్యార్థిని కావడంతో ప్రణవిని పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమా మహేశ్వర్ డైరెక్టర్ గుర్రం దివాకర్ ,ప్రిన్సిపల్ కోటసదయ్య లు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు బంగారి రమేష్ ,ఆరెల్లి రమేష్, జిన్నా రామచంద్ర రెడ్డి,గాజుల మోహన్, పోశాల శైలజ- సదానందం, కొత్తూరు లక్ష్మీ- ముండయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజనవేణ సదయ్య, మాదాసు సతీష్, గోలి సుధాకర్, మొగిలి సదానందం, వేదవ్యాస హై స్కూల్ డైరెక్టర్ గుర్రం దివాకర్, కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్, దాగేటి రామచంద్రం ,ఎనగంటి రవి, పొట్యాల మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినూత్నంగా నూతన సంవత్సర వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ లోని దర్గా వీధిలో యువకులు బుధవారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను వినూత్నంగా జరుపుకున్నారు. డిసెంబర్ 31 రాత్రి యువకులు విలాసాలకు, దురలవాట్లవైపు వెళ్ళకుండా వీధి యువకులంతా ఒకే చోట కలిసికట్టుగా గత 10 సంవత్సరాలుగా షటిల్ ఫ్రెండ్లీ టోర్న మెంట్స్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ యేడు కూడా టోర్నమెంట్స్ నిర్వహించి బహుమతులను అందజేశారు. ఒకే చోట విందు భోజనం చేశారు. నూతన సంవత్సర వేడుకలు ఇలా జరుపుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా ఓదెల దేవస్థానం డైరెక్టర్ సామల యమున అన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్స్ నిర్వాహకులు పుచ్చు, సలీం, గోరే, నవీద్, సాజిద్, సల్మాన్, సీనియర్ పాత్రికేయులు హరిక ృష? తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఓటర్ల జాబితా విడుదల

**సూర్య - సుల్తానాబాద్**



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సుల్తానా బాద్ మున్సిపాలిటీ ఓటర్ జాబితాను గురువారం మున్సిపల్ కమిషనర్ టీ.రమేష్ విడుదల చేసారు. ఈ మేరకు మునిసిపల్ కార్యాలయంలోని నోటిస్ బోర్డు లో ప్రచురించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఓటర్ ముసాయిదాలో ఎటువంటి అభ్యంతరాలు, సందేహాలు ఉన్న లిఖిత పూర్వకంగా స్వీకరించి వాటిని త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. నేటి నుండి ఈ నెల 4వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 వరకు అర్జీలు స్వీకరించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి తిరుపతమ్మ, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జియం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపిఎ జీఎం కార్యాలయంలో గురువారం నూతన సంవత్సరం సందరరేగా జీఎం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుం డం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు కేక్ ను కట్ చేసి జీఎం కార్యాలయ అధికారులకు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతి నిధ్య సంఘాల నాయకులు సంతోష్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి బి.టి. మురళి కృష, ఏరియా ఇంజనీర్లు సుధాకర్ రెడ్డి, యాదయ్య, ఎస్వోటు జీఎం యం.రామ్మోహన్, విభాగాధి పతులు రాజా రెడ్డి, బి.వి.సత్యనారాయణ, రాజేంద్ర కుమార్, శంకర్, సుదర్శనం, సురేఖ, రాజేశ్వరి, శ్యామల, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




# కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మున్నూరు కాపు సంఘం

**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండ గ్రామం లోని శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సేవా సంఘం ఆవరణలో గురువారం నూతన సంవత్సరం 2026 సందర్భంగా కేక్ కట్ చేసి కుల బాంధవులందరూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు , మాజీ అధ్యక్షులు ,మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బుర్ర రాజు కమిటీ సభ్యులు కుల బంధువులందరితో పాటు గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# సర్పంచ్లను సన్మానించిన కుర్మ సంఘం

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి గ్రామంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ నల్లమోహన్ , ఉప సర్పంచ్ మెరుపుల చందన జలంధర్ , విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య కి కురుమ సంఘం పాలకవర్గం అధ్యక్షుడు గుంటి తిరుపతి, ఉపాధ్యక్షుడు కోరే కొమురయ్య ,కార్యదర్శి గుంటి లక్ష్మణ్ ,సహాయ కార్యదర్శి సంభ కోమురయ్య, కోశాధికారి బండారి రాజమల్లు , కుల సంఘ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# "డ్రగ్స్ రహిత" గ్రామంగా తిరుమలాపూర్ "ఏకగ్రీవ తీర్మానం" చేసిన సర్పంచ్ మోడీ రవీందర్

**సూర్య రామడుగు**



రామడుగు మండలం తిర్మలాపూర్ గ్రామ సర్పంచ్ మోడీ రవీందర్ గ్రామ పంచాయతీ కార్యాలం వద్ద నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొనికేక్ కట్ చేసి గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వార్డు సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలోడ్రగ్స్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ఏక గ్రీవంగాతీర్మానంచేశారు. డ్రగ్స్ మత్తు వల్ల యువత చెడిపోయి చదువుకు దూరమయి తల్లి తండ్రులకు దూరం అవుతున్నారని తెలిపారు. ఈవిషయం పై పోలీస్ ఉన్నతాధికా రులతో మాట్లాడి గ్రామ సచివాలయం వద్ద గ్రామ సభ నిర్వహించి యువతకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ కట్ల రాములువార్డు సభ్యులు తడగొండ రాజు బక్కశెట్టి రాజయ్య పన్యాల విద్యా సాగర్ పెంచాల అంజి నాయకులు తడగొండ త్రినాథ్ వర్మ ,నీలం పరశ రాములు తదితరులు పాల్గొన్నారు..

# రహదారి భద్రత నియమాలతో రోడ్డు ప్రమాదాల తగ్గుదల

## - హుజురాబాద్ ఎంవిఐ కంచి వేణు

**సూర్య, హుజురాబాద్**

రహదారిపై ప్రయాణించే ప్రజలు భద్రతా నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని హుజురాబాద్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. గురువారం రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణ శివారులో రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తెలుసుకుని వాటిని ప్రతి వాహనదారుడు విధిగా పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు. రోడ్డు భద్రతా వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రమాదాల్లో ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్



ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని ఆయన అన్నారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతున్నాయని, రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్‌ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని కోరారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసే ఆటోలు, జీపులు, ఇతర ప్రైవేటు రవాణా వాహనాలు పరిమితికి మించి తీసుకెళ్లకూడదని అన్నారు. ప్రమాదాలను అరికట్టడం, వాహనాలు నడపడం, అతివేగం వల్ల దుష్పరిణామాలు, రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు నిరంతరం వాహన తనిఖీలు చేపడుతున్నామన్నారు. తాగి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని, ఇంకా పర్యవేక్షణ పెంచి ప్రమాదాలు తగ్గించేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. హెల్మెట్ ధరించండి, సీట్ బెల్ట్ పెట్టుకోండి, మొబైల్ ఫోన్ వాడకండి, తాగి నడపకండి, వేరే వారిని నడపనివ్వకండి, వేగాన్ని తగ్గించండి, ట్రాఫిక్ నియమాలు పాటించండి, ట్రాఫిక్ నియమాలు, సంకేతాల ప్రాముఖ్యతను తెలియజేయడం జరుగుతుందన్నారు. అనంతరం లారీ డ్రైవర్స్ ఓనర్స్, రవాణా శాఖ ఆఫీస్ ఆవరణంలో వాహనదారులతో రవాణా భద్రత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్, లారీ అసోసియేషన్ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## గీతా కార్మికుడికి గాయాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో బుర్ర వెంకటేష్ గీతా కార్మికుడు ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడడంతో గాయాలయ్యాయి. గాయపడ్డ కార్మికుడిని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లి ప్రథమ చికిత్స అనంతరం హన్మకొండకు తరలించారు.

## ఇప్పల నర్సింగాపూర్‌లో అరుదైన పక్షి ప్రత్యక్షం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇప్పల నర్సింగాపూర్ లో ఉత్తర భారతదేశంలో మాత్రమే కనిపించే అరుదైన పక్షి గురువారం కనిపించింది. గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి ఆవరణలోని మర్రి చెట్టుపై అరుదైన పక్షి ఇండియన్ ప్యారడైజ్ ఫ్లైక్యాచర్ కనిపించి ప్రజలను కనువిందు చేసింది. అరుదైన పక్షిని గమనించిన స్థానికులు కెమెరాలలో బంధించారు. ఫోటోలు, వీడియోలు తీసుకొని సోషల్ మీడియాలో పంచుకుంటూ మురిసిపోయారు. పక్షి తలభాగం నలుపు రంగులో ఉండగా, శరీరం తెలుపు వర్ణంలో ఉంది. పక్షి శరీర పరిమాణానికి నాలుగు రెట్లు పొడవుగా తోక ఉంది. ఇంతకు ముందెప్పుడూ... ఇక్కడ ఇలాంటి పక్షిని చూడలేదని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయం పై హుజురాబాద్ ఎఫ్ఎస్వో సౌమ్యను సంప్రదించగా... ఈ పక్షిని స్వర్గపు పక్షిగా పిలుస్తారని, ఉత్తర భారతదేశంలో ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. మగ పక్షి తెలుపు రంగులో ఉంటుందని, ఆడ పక్షి నలుపు, గోధుమ రంగులో ఉంటుందని తెలిపారు. ఈ పక్షులు మన దగ్గర కనిపించడం చాలా అరుదని అన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**సూర్య, కరీంనగర్**




నూతన సంవత్సరం సందర్భంగా నగరంలోని మంకమ్మతోటలో గల 37వ డివిజన్ మీకోసం మరియు నగర బిఆర్ఎస్ కార్యాలయంలో నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చల్ల హరిశంకర్ మాట్లాడుతూ 2026 సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. డివిజన్ ప్రజలకు, నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, గంగాధర**



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీలకు చెందిన సర్పంచులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం మల్లాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ కొలెపాక కవితా మల్లేశం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కరీంనగర్ లోని తన నివాసంలో కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

## అంగరంగ వైభోగంగా అయ్యప్ప పడిపూజ

**సూర్య, గంగాధర**



గంగాధర మండలం మధురనగర్ గ్రామంలో లోని ఆనందగిరి దేవాలయంలో కన్నె స్వామి సన్నిధానం గురుస్వామి సిరిసిల్ల ప్రసాద్ గురుస్వామి బృందం ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప పడి పూజ ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప ఆలయం నిర్మాణ ప్రదాత శ్రీరామ్ శ్వేతా సమక్షం లో సుందర శాస్త్ర కు పంచామృత ఫలభిషేకాలతో అయ్యప్ప పూజ ఘనంగా నిర్వహించారు. వేద పండితులు హరి శర్మ మరియు జీకే గురుస్వామి మంత్రోచ్చారణ చేశారు. భక్తులు అయ్యప్ప స్వాముల నామ స్మరణ, భజనలతో ఆనందగిరి మారుమ్రోగింది. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భిక్ష చేసి అయ్యప్ప కృపకు పాత్రులు అయ్యారు.

## పీఎం కిసాన్ డబ్బులకు రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**- ఏవో సూర్యనారాయణ**

**సూర్య, ఇల్లందకుంట**

2019 నుండి ఎవరైతే పీఎం కిసాన్ లబ్ధి పొందుతున్నారో ఆ రైతులు తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. రైతు రిజిస్ట్రేషన్ కొరకు మీ ఆధార్ కార్డ్, ఆధార్ కార్డుకు లింక్ ఉన్న మొబైల్ తీసుకొని మీ సమీప మీసేవ సెంటర్లను గాని, మండల వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించగలరు. ఈ జనవరి లేదా ఫిబ్రవరి నెలలో పీఎం కిసాన్ డబ్బులు పడాలంటే రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి. ఈ విషయంపై సందేహాలకై మండల వ్యవసాయ అధికారులను సంప్రదించగలరు.

## PRTU TS కరీంనగర్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, కరీంనగర్**



ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (PRTU TS) కరీంనగర్ జిల్లా శాఖ వాల్ క్యాలెండర్‌ను జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పదవ తరగతిలో మెరుగైన విద్యా ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సర సందర్భంగా అధికారులకు ఉద్యోగుల శుభాకాంక్షలు

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్‌లో నూతన సంవత్సరం సందర్భంగా టీఎన్జీవోల భవనంలో ఉద్యోగులు కేక్ కట్ చేసి పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలు నిర్వహించారు. అనంతరం ఉద్యోగ సంఘాల నాయకులు మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఐఏఎస్, ఆర్డీఓ మహేష్, ఏవో గడ్డం సుధాకర్లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి ఉద్యోగులందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## విజన్ హై స్కూల్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**సూర్య, కొత్తపల్లి**



కరీంనగర్‌లోని విజన్ హై స్కూల్‌లో న్యూ ఇయర్ వేడుకలను విద్యార్థిని విద్యార్థులు అందరూ ఆటపాటలతో కేరింతల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి మరియు శ్రేయోభిలాషులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సందవేణి వెంకట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సమిష్టిగా రోడ్డు ప్రమాదాలను నియంత్రిద్దాం

**- అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ జిల్లాలో సమిష్టిగా అందరం కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పిలుపునిచ్చారు. ఇందుకు ప్రజలందరూ సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా గురువారం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనవరి 1 నుంచి 31 వరకు రోడ్డు భద్రత మాసోత్సవం జరుగుతుందని తెలిపారు. డ్రంకన్ డ్రైవ్, అతివేగం, మొబైల్ ఫోన్ వినియోగంతో వాహనాలు నడపకూడదని సూచించారు. పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని, బ్లాక్ స్పాట్స్ వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించి అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రవాణా, పోలీస్, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# 'అరైవ్-అలైవ్' పోస్టర్ ను ఆవిష్కరించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని:** యువతతో సహా ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడం కోసం 'అరైవ్-అలైవ్' కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పటిష్టంగా నిర్వహించడం జరుగుతుందని ఇక్కడి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. జనవరి 1 నుంచి జనవరి 31 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా, రోడ్డు భద్రతపై రూపొందించిన 'అరైవ్-అలైవ్' పోస్టర్‌ను గురువారం సీపీ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన




చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 'అరైవ్-అలైవ్' కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, అతివేగం, సిగ్నల్ జంపింగ్, మద్యం తాగి వాహనం నడపడం, మైనర్ డ్రైవింగ్ చేయరాదనే విషయాలను స్పష్టంగా తెలియజేస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనాలను స్వాధీనం చేసుకోవడం, రాత్రి సమయంలో రోడ్డు ఇరువైపులా వాహనాలు నిలిపివేయకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. చలికాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రహదారులు, ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు, జంతువులు, ట్రాఫిక్ సిగ్నల్స్ స్పష్టంగా కనిపించవని తెలిపారు. ఈ పరిస్థితుల్లో అతివేగం, ఓవర్‌టేకింగ్‌కు పాల్పడకుండా జాగ్రత్త వహించాలని, తప్పనిసరిగా లో-బీమ్ హెడ్‌లైట్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. వాహనాల మధ్య సురక్షిత దూరాన్ని పాటించాలని, అకస్మాత్తుగా బ్రేకులు వేయకూడదని, లేన్ మార్పడంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అకస్మాత్తుగా బ్రేకులు వేయడం వలన వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉందని సీపీ హెచ్చరించారు. నిర్దిష్ట వేగంతో వాహనాలు నడపడం ద్వారా స్కిడింగ్‌ను నివారించవచ్చని చెప్పారు. తెలంగాణ పోలీస్ శాఖ సూచనలను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించి, తమ ప్రయాణాన్ని సురక్షితంగా,విజయవంతంగా ముగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ సిహెచ్.శ్రీనివాస్, గోదావరిఖని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- భీమేశ్వర ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతేతో కలిసి పూజలు**

**సూర్య, వేములవాడ** వేములవాడలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భీమేశ్వర ఆలయంలో స్వామివారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే దర్శించుకునేందుకు గురువారం వెళ్లగా, ఆలయ అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్డీఓ రాధాభాయ్ ని అర్చకులు స్వామి వారి ప్రసాదం అందజేసి ఆశీర్వచనం అందజేశారు.

**- ఏర్పాట్ల పరిశీలన**

సమ్మక్క సారలమ్మ జాతర, మహా శివరాత్రి నేపథ్యంలో ఆలయంలో తాగు నీటి సరఫరా, ప్రసాదం కౌంటర్ వద్ద ఏర్పాట్లు, పార్కింగ్ ఏరియా, టాయిలెట్లు, షవర్ స్నానాల ఏర్పాట్లను, కోడె మొక్కుల టికెట్ కౌంటర్, వీఐపీ, వీవీఐపీ,



ప్రత్యేక దర్శనం క్యూలైన్లు, నీటి సరఫరాకు ఏర్పాట్లను కాలినడకన తిరుగుతూ ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద నూతన భవనం స్లాబ్ పనులు పూర్తి చేసి, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. భీమేశ్వర, బద్ది పోచమ్మ ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. పరిశీలనలో ఆర్అండ్ బీ ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విషాదం నింపిన-2026...ఒకే కుటుంబీకులు ఇద్దరు మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ** రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో నూతన సంవత్సరం-2026 రోజైన గురువారం విషాదం నెలకొంది. ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కొడుకు వివిధ కారణాలతో ఊహించని రీతిలో మృతి చెందారు. ఒకే రోజు తండ్రి, కొడుకు మృతి చెందడంతో ఆ గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించాల్సిన వేళ నాగేపల్లి గ్రామంలో చోటు చేసుకున్న విషాద ఘటన గ్రామ ప్రజల హృదయాలను కలిచి వేసింది. ఒకే రోజు తండ్రి, కొడుకు మృతి చెందడంతో ఆ గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఎరుకల రాజేశం (56) గత కొన్ని నెలలుగా పక్షవాతం కారణంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యారు. కుటుంబ





సభ్యుల సంరక్షణలో ఇంటి వద్దే చికిత్స పొందుతూ గురువారం తుది శ్వాస విడిచారు. రాజేశం మృతి కుటుంబ సభ్యులను తీవ్రంగా కలచివేసింది. ఇదే సమయంలో ఆ కుటుంబాన్ని మరో పెద్ద విషాదం వెంటాడింది. రాజేశం రెండో కుమారుడు ఎరుకుల శ్రీకాంత్ (37) బుధవారం రాత్రి ఛాతీలో తీవ్రమైన నొప్పితో అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన అతడిని గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా అక్కడ శ్రీకాంత్ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో తెల్లవారుజామున మృతి చెందాడు. శ్రీకాంత్‌కు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి మృతిని తేరుకునేలోపే కొడుకు మరణవార్త కుటుంబాన్ని పూర్తిగా కుంగదీసింది. ఒకే ఇంట్లో ఒకే రోజున రెండు చావులు సంభవించడంతో ఆ ఇంట్లో రోధనలు మిన్నంటాయి. కొత్త సంవత్సరం రోజున ఈ దుర్ఘటన జరగడంతో నాగేపల్లి గ్రామమంతా విషాదంలో మునిగిపోయింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఆ కుటుంబాన్ని పరామర్శించి, తమ సానుభూతిని తెలియజేశారు. 'ఇలాంటి ఘటన ఎప్పుడూ చూడలేదని, మాటలకు అందని బాధ' అంటూ పలువురు కన్నీరు మున్నీరయ్యారు. ఆనందం, ఆశలతో మొదలవాల్సిన నూతన సంవత్సరం నాగేపల్లి లో మాత్రం తండ్రి-కొడుకు మరణంతో విషాదం నెలకొంది.

# ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్** నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ లోని సెక్రటరేట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కరీంనగర్ కు సంబంధించి పలు అంశాలను ఈ సందర్భంగా సుడా చైర్మన్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.



# రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

**- అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు నిర్వహిస్తే చర్యలు**

**- ఎస్పీ మహేష్ బి. గీతే**

**సూర్య రాజన్న సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఈ నిబంధనలు జిల్లా వ్యాప్తంగా అమల్లో ఉంటాయన్నారు.ముందస్తు అనుమతి



లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు లేదా బహిరంగ సభలు జిల్లాలో నిర్వహించకూడదని ఎస్పీ తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా, ప్రజలకు ఇబ్బంది కలిగించేలా డి.జే సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదని, శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించినా లేదా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించేలా చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజలు, అన్ని వర్గాల నాయకులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. సమాజ హితం కోరి విధిస్తున్న ఈ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించి, పోలీసు యంత్రాంగానికి మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




# కరీంనగర్-1 డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రారంభం

**సూర్య కరీంనగర్** కేంద్ర ప్రభుత్వం జనవరి 1 నుంచి 31, 2026 వరకు నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమం కరీంనగర్-1 ఆర్టీసీ డిపో ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ రీజియన్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) ఎస్. భూపతిరెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా రవాణా అధికారి బి. శ్రీకాంత్ చక్రవర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ ప్రమాద రహిత సర్వీసులు అందిస్తున్న డ్రైవర్లను ఆదర్శంగా తీసుకుని జీరో యాక్సిడెంట్ రీజియన్‌గా కరీంనగర్ నిలవాలని తెలిపారు. డీటీఓ శ్రీకాంత్ చక్రవర్తి మాట్లాడుతూ మానవ తప్పిదాలే ఎక్కువ ప్రమాదాలకు కారణమని, వాహనాల ఫిట్నెస్, ఆరోగ్య అలవాట్లు, సెల్‌ఫోన్ డ్రైవింగ్, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఐ. విజయమాధురి, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గర్జనపల్లిలో శతాధిక వృద్ధురాలి మృతి

**సూర్య వీర్నపల్లి** వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు దావ నర్సవ్వ (102) గురువారం రోజున అనారోగ్యంతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతురాలు నర్సవ్వకు నలుగురు కొడుకులు, నలుగురు బిడ్డలు కాగా, దాదాపు 50 మంది వరకు మనుమలు, మనుమరాళ్ళు, ముని మనుమలు, ముని మనుమరాళ్ళు ఉన్నట్లు పేర్కొన్నారు. గ్రామస్థులు మృతురాలు నర్సవ్వ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# బీసీలు ఆత్మ గౌరవం, హక్కుల సాధనకై సమిష్టిగా పోరాడాలి

**- కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు - బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు**

**సూర్య, వేములవాడ**

బీసీలు ఆత్మ గౌరవంకై, హక్కుల సాధనకై బీసీలు సమిష్టిగా, సమన్వయంతో పోరాడాలని కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు విజ్ఞప్తి చేశారు. 2026 నూతన సంవత్సరం సందర్భ ంగా బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా జరిపారు. కేక్ కట్ చేసిసీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ నూతన సంవత్సరంలో బీసీల సమస్యలు పరిష్కా రం కావాలని, సమస్యల సాధనకు బీసీలు సంఘటితంగా పోరాడాలని, ఐక్యమత్యమే మహాబలమని పేర్కొన్నారు. నూతన సంవత్సరం లో ప్రజలందరు ఆయురారోగ్యాలతో పాటుగా, సుఖ సంతోషాలతో జీవించాలని, పాడి పంటలు సమ ృద్ధిగా పండాలని ఆ రాజరాజేశ్వర స్వామిని



కోరుకుంటున్నానన్నారు. అనంతరం బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి, ఉద్యోగ పరంగా, ప్రమోషన్ల పరంగా తదితర అన్ని రంగాల్లో మరింత అభివ ృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బీసీ సమస్యలను ఏమాత్రం జాప్యం చేయకుండా పరిష్కరించాలని అన్నారు. రాజన్న సిరిసిల్లా జిల్లాలో బీసీల్లో వచ్చిన రాజకీయ చైతన్యంతో 260 మంది సర్పంచులు గాను120 మంది సర్పంచులు గెలుపొందడం బీసీలకు గర్వకారణమని తెలిపారు. నూతన సంవత్సర ంలో బీసీ జనాభా దామాష ప్రాతిపదికన బీసీలకు రాజకీయంగా, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో, ప్రమోషన్లలో రావాల్సిన వాటా, కోటా ఇవ్వాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు కూరగాయల కొమురయ్య, కందుకూరి రామాగౌడ, మారం కుమార్, ఇల్లందుల వెంకటేష్, కొండ కనుకయ్య, సిరిగిరి రామచంద్రం, కదారి రాములు,ఉయ్యాల భూమయ్య,నామాల పోషెట్టీ, చింతల కోటి రామస్వామి గౌడ్,బుర్ర దశాగౌడ్,కుంభం రవీందర్,బొందిల మహేష్,చేను హెలపతి, ముద్రకొల నర్సయ్య,ముద్రకొలు లింబాద్రి,ఇన్నారపు బుర్ర లక్ష్మిరాజంలు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీ అమలు చేసిన సర్పంచ్ ఆత్మకూరి జ్యోతి అనిల్ యాదవ్

**సూర్య తంగళ్లపల్లి**



రామన్న పల్లె గ్రామంలో ప్రతి ఇంటికి రూ.5 కే మినరల్ వాటర్ అందించేందుకు సర్పంచ్ ఆత్మకూరు జ్యోతి అనిల్ యాదవ్ దంపతులు శ్రీకారం చుట్టారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తాను గెలిస్తే ప్రతి ఇంటికి మినరల్ వాటర్ ను రూ.5 కే అందిస్తానని హామీని ఇచ్చారు. ఈ మేరకు నూతన సంవత్సర పురస్కరిం చుకొని గురువారం రూ.5 లకే మినరల్ వాటర్ సరఫరా ను గ్రామస్తుల సమక్షంలో ప్రారంభి ంచారు. గ్రామంలోని ప్రైవేట్ మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకుడితో మాట్లాడి, రూ.5 కే మినరల్ వాటర్ బబుల్ అందించే దుకు ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. మినరల్ వాటర్ బాబుల్ కి రూ.10 కి అందిస్తుండగా, ఇందులో సర్పంచ్ ఆత్మకూరీ జ్యోతి రూ.5 లను నిర్వాహకుడి కి చెల్లిస్తారు. తన పదవి ముగిసేవరకు రూ.5 కే మినరల్ వాటర్ అందిస్తామని సర్పంచ్ ఆత్మకూరీ జ్యోతి అనిల్ యాదవ్ తెలిపారు. గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామస్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఇప్పటికే గ్రామంలో ఎవరైనా మ ృతి చెందిన అంత్యక్రియలకు రూ.5వేలు అందిస్తుండగా, నూతన సంవత్సరం వేల 5 రూపాయలకే ప్రతి ఇంటికి మినరల్ వాటర్ సరఫరా ప్రారంభించడం తో గ్రామం లో సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గణపురం శ్రీనివాస్,మేడుదుల ఎల్లవ్వ,పలుమారి లింగవ్వ,గణపురం తేజ,మందాటి తిరుపతి, సౌండవేని లచ్చయ్య,ఆత్మకూరు ముత్తయ్య,ఆత్మకూరు కరుణాకర్ ,ఆత్మకూరు శ్రీనివాస్, జీల చిన్న ఎల్లయ్య,మహిళలు ఉన్నారు.

## కోత విధించిన పెన్షన్లకు రూ.25 కోట్ల వడ్డీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కరోనా కాలంలో 2020 మార్చి నుంచి మే నెల వరకు రాష్ట్రంలోని పెన్షనర్లకు కోత విధిం చిన పెన్షన్కు ఆరు శాతం వడ్డీ చెల్లించాలని నిర?యించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్కలకు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ క ృతజ్ఞతలు తెలిపారు. గురువారం పెన్షనర్ల సంఘ కార్యాలయంలో హరి అశోక్ కుమార్ విలేకరులతో మాట్లాడారు. కోత విధించిన పెన్షన్ మొత్తాలను ప్రభుత్వం విడుదల చేసిందని, దానికి ఆరు శాతం వడ్డీ కింద రూ. 25 కోట్లు చెల్లించేలా ఆర్థికశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసిందని హరి అశోక్ కుమార్ పెన్షనర్ల సమాచారం కోసం తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన నూతన సంవత్సరం వేడుకలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సరం వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ముందస్తు కార్యాచరణ తో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి వేడుకలను సమర్థవంతంగా నిర్వహిం చామని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బ ృందాలను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలను అరికట్టేందుకు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మొత్తం 138 మంది మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు గుర్తించి పట్టుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ చేసి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్ సన్మానించిన రజక సంఘం నాయకులు

**సూర్య వీర్నపల్లి**



వీర్నాపల్లి మండల కేంద్ర ంలో రజక సంఘం అధ్యక్షుడు లోకుర్తి అంజయ్య,ఉపఅధ్యక్షు లు పోతారం రాజం ఆధ్వర్యంలో గురువారం సర్పంచ్ మల్లారపు జ్యోష్న అరుణ్, ఉప సర్పంచ్ జక్కుల నరేష్, వార్డ్ మెంబెర్ గంగాధరి నవనీత రాజును ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో రజక సంగం పెద్దలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్ రావు ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు

**సూర్య బోయినపల్లి.**



మండల బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్ రావు ను గురువా రం ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, 20 26 సంవత్సరం అందరికీ సంతోషం, శ్రేయస్సు, ఆరోగ్యం కలగాలని కోరారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధించాలని, ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం, శాంతి నెలకొనాలని రవీందర్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో తడగొండ మాజీ సర్పంచ్ చిందం రమేష్ , బిఆర్ఎస్ నాయకులు పొన్నం తిరుపతి, చిలువేరి వినేష్, శీలం తిరుపతి రెడ్డి, గోగురి శ్రీధర్ రెడ్డి. తదితరులు న్నారు.

## సుందరం ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలంలోని పలు పేద కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి సహకారంతో బియ్యంతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ కు చెందిన దాసరి శంకరయ్య, గుండారం గ్రామానికి చెందిన వడ్లకొండ పెద్ద మల్లయ్య గౌడ్ లు అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించగా వారిని సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకట స్వామి పరామర్శించి ఒక్కొక్క కుటుం బానికి 25 కిలోల బియ్యం తో పాటు రూ.2000/-ఆర్థిక సహాయం అందజేసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ కి చెందిన గడ్డం అక్కెమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, సభ్యులు దండె తిరుపతి, చెన్నోజు చంద్రశేఖర్, కుక్క వరప్రసాద్, దాసరి రమేష్, తోడేటి మహేందర్, కల్లేపల్లి నర్సింగం, ఇరుగురాల చందర్, మధునయ్య, శ్రీనివాస్, ఓదెలు, పిడుగు సహదేవ్, శ్రీధర్, పిడుగు పోశాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా వెల్ది కవిత జన్మదినోత్సవం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమంలో అభయా చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ వెల్ది కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రెసిడెంట్ పీటీ , స్వామి , మాధవ రెడ్డి , సీతారాం రెడ్డి , అనంత రాములు , యూట్యూబర్ అఖిల్, న్యూస్ రిపోర్టర్ విజయ్ తదితరు లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, వ ృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించి పెద్దల సమక్షంలో తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం ఆశ్రమంలోని పెద్దలు కవిత అనంతరాములు దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## దూరాన్ని చెరిపేస్తూ బంగారు భవితకు చేరువాకు మోడీ కానుక

**సూర్య, ఇల్లంతకుంట**



విద్యార్థులకు చదువుకు దూరాన్ని చేర్పేస్తూ బంగారు భవితను చేరువ చేస్తూ మోడీ కానుకలో భాగమే సైకిళ్ళు అని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు తూంకుంట నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలం లోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు కరీంనగర్ ఎంపి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన కానుకగా సైకిళ్ల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక. బోటు మీద పల్లె సర్పంచ్ గౌరవేని శివాని, మండల బిజెపి అధ్యక్షులు భూమల అనిల్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ముత్యాలు, గ్రామ ఉపసర్పంచ్ కొడి ముంజ అనిత చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి సంజయ్ జన్మదినం సందరరేగా మోడీ కానుకగా విద్యార్థులకు చదువుల దూరాన్ని దగ్గర చేయాలని ఉద్దేశంతో సైకిల్ అందించడం జరిగిందని,విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోని 10వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీరత పొంది గ్రామానికి, తల్లిదండ్రు లకు,పాఠశాలకు పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంల ఉపాధ్యాయులు శ్రీను,ఆనంద్ కుమార్,సురేష్, దావీద్,సంజీవ్, శ్రావణ్ కుమార్ బిజెపి జిల్లా నాయకురాలు ముత్తవ్వ, గ్రామ వార్డు సభ్యులు గ్రామ బిజెపి బూత్ అధ్యక్షులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదల కళ్ళలో ఆనందం

**- నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు - ఎన్నికల వరకే రాజకీయాలు..అభివృద్ధి ప్రధానం**

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్**

సూర్య జగిత్యాల

ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ తో నిరుపేదల కళ్ళలో ఆనందం చూస్తున్నామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పథకం వల్ల పేదల సొంతింటి కల సాకారం అయిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండల పరిషత్ కార్యాలయం లో రూరల్ మండలానికి చెందిన 83 మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం లో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యధిక ఇందిరమ్మ ఇండ్లను జగిత్యాలకు మంజూరు చేయించుకున్నామని, 3500 ఇందిరమ్మ ఇండ్ల లో జగిత్యాల మండలంలో 794 మంజూరు అయ్యాయనీ, 529 పనులు జరుగుతుండగా, 408 ఇండ్లకు డబ్బులు జమ అయ్యాయనీ ఎమ్మెల్యే తెలిపారు.



266 ఇండ్లు పట్టాలు పంపిణీ కాగా ఇంకా పనులు మొదలు కాలేదు అనిప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని అన్నారు.కొన్ని సాంకేతిక కారణాలతో లబ్ధిదారులకు వారి ఖాతాల్లో డబ్బులు జమ కాక ఇబ్బందులు వచ్చాయని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని,రాష్ట్ర స్థాయిలో సమస్య ఉందని అన్నారు. ఎల్2, ఎల్3 లో ఉన్న వారికి మంజూరు చేయటంలో ప్రజా ప్రతినిధులు అధికారులు ఆలోచన చేయాలని,సాంకేతిక సమస్య వస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తుందన్నారు.ఇండ్ల నిర్మాణం లో ఇసుక మట్టి విషయం లో ప్రభుత్వం పేద ప్రజల పక్షాన ఉందని అన్నారు. ప్రభుత్వం నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తుందని అన్నారు.అత్యధిక నిధులు తీసుకు వచ్చి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా నన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలనీ, జగిత్యాల అభివృద్ధినిరంతర ప్రక్రియ అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి,మండల ప్రత్యేక అధికారి డా.నరేష్, ఎంపీఓ రవి బాబు,ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచులు, నాయకులు

సూర్య జూలపల్లి

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లిలోని ఆయన నివాసంలో గురువారం నూతన సంవత్సరం సందర్భంగా సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించి, మిఠాయి తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ 2026 సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో గడపాలని, గ్రామాలలో ప్రశాంత వాతావరణంతో పల్లెలు పైర్లు పచ్చగా కళకళలాడాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.మాజీ ఎమ్మెల్యేను కలిసిన వారిలో పెద్దాపూర్ సర్పంచ్ తొగరు శ్రీనివాస్, కీచులాటపల్లె సర్పంచ్ మెండే తిరుపతి, జూలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాఠకుల అనిల్,తెలుకుంట మాజీ సర్పంచ్ గొడిసెల రవి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మచ్చ యాదగిరి, నాడెం మల్లారెడ్డి, సంకెళ్ల లక్ష్మీనర్సయ్య, కంకణాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## శివసేనా సమితి సభ్యుల రక్తదానం

సూర్య, సెంటినరీ కాలనీ



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం (సివిల్ హాస్పిటల్)లో బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన శివ సేనా సమితి మండల అధ్యక్షుడు గన్నెవరపు రవి, సభ్యులు గుంపుల సతీష్లు రక్తదానం చేశారు. పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దేవునూరి రాయమల్లమ్మ కు చెయ్యి విరిగింది. ఆమెకు రక్తం అవసరం ఉండగా సదరు బాధిత కుటుంబ సభ్యులు శివసేనా సమితి అధ్యక్షుడు రవిని సంప్రదించారు. ఈ నేపథ్యంలో శివ సేనా సమితి సభ్యులు రక్త దానం చేశారు. బాధిత కుటుంబ సభ్యులు శివసేన సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆడబిడ్డకి కోదురుపాక సర్పంచ్ భరోసా...

**- పథకం ప్రారంభం**

సూర్య బోయినపల్లి

మండలం కోదురుపాక సర్పంచ్ కత్తెరాపాక మంజుల సుధాకర్ ఆడబిడ్డకి కోదురుపాక సర్పంచ్ భరోసా పథకం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారం సమయంలో మేము ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా నేడు ఈ పథకం ప్రారంభిస్తుందుకు సంతోషంగా ఉన్నది అని అన్నారు. మేము సర్పంచ్ గెలిచినా నుండి మా గ్రామంలో పుట్టే ఆడబిడ్డ కి మేము సుకన్య సంవృద్ధి పథకం పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ తీసి అందులో 5000/- జమ చేయటం జరుగుతుంది. ర్యాకం గౌతమి- తిరుమలేష్ కూతురి పైనా గురువారం పథకం మొదలు పెట్టాము.ఈ అకౌంట్ లో తల్లిదండ్రులు వారికీ వీలును బట్టి డబ్బులు వేసుకుంటూ పోతే, ఉన్నత చదువుల చేసే టైం లో లేదా పెళ్లి చేసే సమయానికి ఆర్థికంగా తోడుగా ఉంటుంది. ఈ కార్యకమంలో వార్డ్ సభ్యులు అన్నాళ దాస్ భాస్కర్, బలాగోని శ్రీనివాస్, సమతా, నాగుల లావణ్య, రవివర్మ, నాయకులు బండి శ్రీను, నాగుల నాగరాజు, వంశీ, అంజయ్య, దేవయ్య, మురళి, సత్యనారాయణ రావు, రవి, కమల్, యువకులు పాల్గొన్నారు.



## వెల్జిపూర్ పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

సూర్య, ఇల్లంతకుంట



మండలం లోని వేలీజీపూర్ గ్రామంలో ప్రధానమంత్రి మోడీ కానుకగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు కానుకగా 10వ తరగతి విద్యార్థులకు ప్రకటించిన సైకిళ్లను గురువారం విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు కాట్నపెల్లి స్వామిరెడ్డి, జిల్లా బిజెపి జిల్లా మాజీ కార్యదర్శి దేశెట్టి శ్రీనివాస్లు పంపిణీ చేశారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్లు పంపిణీలో భాగంగా ఈ రెండు గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మాజీ జిల్లా కార్యదర్శి దేశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ బండి సంజయ్ దూరప్రాంతాల విధార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని డ్రాప్ అవుట్స్ లేకుండా ఉండడం కోసం ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింని,పదవతరగతి విద్యార్థులకు పరీక్షల పీజు చెల్లించడం జరిగిందన్నారు. పేద విద్యార్థుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాలు అని, వీటిని అందరూ సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయ్యన్నగారి హరికృషా రెడ్డి,కుమారస్వామి,అనురాద,అరుణ, రాజిరెడ్డి,శ్రీనివాస్, బీజేపీ బూత్ అధ్యక్షులు బట్టి మోహన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జీఎం నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఇంచార్జి జీఎంగా ఏపిఎ జిఎం కొలిపాక నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించిన సందరరేగా పలువురు అధికారులు శాలువాతో సన్మానించి బోకే, మొక్కను అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఏం.రామ్మోహన్, ఎన్విరాన్మెంట్ ఏజీఎం పార్టీ రెడ్డి రాజారెడ్డి, క్వాలిటీ డీజీఎం బీ.వి. సత్యనారాయణ, విటిసి మేనేజర్ సుజిత్, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ అనంతల శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్స్ నాగేల్లి సాంబయ్య, మార్త వీరన్న తదితరులు పాల్గోన్నారు.

## ప్రజలతో కలిసి నూతన సంవత్సరాన్ని జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు


సూర్య యైటింక్లయిన్ కాలనీ



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం రోజున 8వ కాలనీ పరిధిలోని అల్లూరు సంతోష్ నగర్, మారేడుపాక, కేకే నగర్, 16 న్యూ షిరికే ప్రాంతాల్లో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ప్రజలు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, నూతన సంవత్సరం అందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభివృద్ధికి ప్రజలందరూ తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ, డివిజన్ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 13 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

సూర్య జగిత్యాల




జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 13 మందికి ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. అనంతరం ఉచిత కళ్ళ అద్దాలు,మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా.విజయ్, ముప్పాళ్ళ రామచందర్ రావు, సురేందర్ రావు, శ్రీరామ్ భిక్షపతి, సునీల్, భోగ అరవింద్, ఆసుపత్రి సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 ఇంచార్జ్ జిఎంగా కొలిపాక

సూర్య, సెంటినరీ కాలనీ



ఆర్జీ-3 డివిజన్ ఇంచార్జ్ జిఎంగా కొలిపాక నాగేశ్వర్ రావును నియమిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్జీ-3 జనరల్ మేనేజర్గా పనిచేసిన నరేంద్ర సుధాకర్ రావు డిసెంబర్-31న పదవీ విరమణ పొందారు. ఈ క్రమంలో ఏపిఎ జిఎంగా ఉన్న కొలిపాక నాగేశ్వరరావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

## గాయాలు ఆయన వ్యక్తులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

సూర్య వీర్నపల్లి



వీర్నపల్లి మండలం బంజేరు గ్రామ సర్పంచ్ బట్టు కృష,వార్డ్ మెంబర్ నాగరాజు గత రెండు రోజుల క్రితం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డుపై అదుపుతప్పి పడడం వల్ల ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. గురువారం వీర్నపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, సర్పంచులు పాట్ల రవి, గుగులోతు రమేష్, నాయకులు శ్రీరామ్ నాయక్,రఫీ, బోయిని రవి, పేదుతనపల్లి శేఖర్, సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు కమటం నాగరాజు, గుగులోతు విషు, పరమాల రాజ్ కుమార్, భరత్, ఉస్మాన్, రాములు నాయక్లు పరామర్శించారు.

## తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన బలరాం నాయక్

సూర్య, సెంటినరీ కాలనీ



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లుని మర్యాదపూర్వకంగా సింగరేణి సంస్థ మాజీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నూనావత్ బలరాం నాయక్(ఐఆర్ఎస్) కలిసి బోకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లో బిజెపి ఆధ్వర్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి బీజేపీ మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ ఘనంగా పాలాభిషేకం చేశారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానానికి భక్తుల సౌకర్యార్థం అదనపు గదుల నిర్మాణం కోసం ప్రత్యేకంగా ఏపీ ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రూ.35.19 కోట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంతంలోని అనేక దేవాలయాలు శిథిలావస్థలో ఉన్నప్పటికీ కొన్ని ఆలయాలకు మాత్రమే ధూప దీప నైవేద్యం కింద తెలంగాణ ప్రభుత్వం నిధులు ఇవ్వడం



జరుగుతుందని, అనేకమైన ప్రాచుర్యం పొందిన దేవాలయాలు ఉన్నప్పటికీ గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల దేవాలయాలకు సరియైన వసతులు కల్పించకపోవడం, దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. తెలుగు జాతికి చెందిన తెలుగు హీరో పవన్ కళ్యాణ్ ఈ నిధులను మంజూరు చేయడం, ఈ ప్రాంత దేవాలయాల అభివృద్ధికి ఆయన కృషి చేయడం పట్ల హిందూ సమాజం హిందూ భక్తులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ నెల 3 వ తేదీన కొండగట్టు లో శంకుస్థాపనకు వస్తున్న సందర్భంగా కొండగట్టు ఆంజనేయ దేవాలయం దగ్గర ఆయనకు ఘనంగా స్వాగతం పలకడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మొలుమూరి శ్రీనివాస్ తో పాటు సీనియర్ బిజెపి నాయకుడు దొంతుల సురేష్, మండల ఉపాధ్యక్షుడు ఇరుగురాల సంపత్, కొత్త కమలాకర్, గుండా శంకరయ్య, ఎరుకల నితిన్, వెంకటేష్, బాలయ్య, రాజయ్య, లక్ష్మి, మల్లమ్మ, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థని కాపాడుకుందాం

**-జిఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థని కాపాడుకుందామని ఆర్జీ–2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ–2 జనరల్ మేనేజర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య కేక్ కట్ చేసి ఏరియా అధికారులకు ఉద్యోగులకు, యూనియన్ ప్రతినిధులకు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా మిత్రులకు, భద్రత విభాగానికి, పోరుగు సేవల సిబ్బందికి కాలనీ వాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిఎం. బండి వెంకటయ్య మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో గడపాలని, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను కష్టం అనుకోకుండా ఇష్టపడి పనిచేసి సాధించాలన్నారు. లక్ష్యసాధనలో పనిచేస్తున్నప్పుడు వ్యక్తిగత రక్షణ అతి ముఖ్యమైనదన్నారు. మనం గమనించినట్లైతే ఇంట్లో మహిళలు పనులు చేసుకునేటప్పుడు



ఎంతో జాగ్రత్తతో ప్రమాదాలు జరగకుండా పనులు ఎలాగైతే చేసుకుంటారో అదే విధంగా మనం పని చేస్తున్నప్పుడు సేఫ్టీని పాటించాలన్నారు. బైక్ నడిపేటప్పుడు హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరి ఎలాగో గని పనిలో హెల్మెట్, బూట్లు, రేడియం జాకెట్ సరైన పనిముట్లు వాడలన్నారు. ప్రమాదాన్ని పసిగట్టడం ముందస్తు నివారణ చర్యలు చేపడుతూ ముందుకు సాగాలని, బొగ్గు వెలికితీతలో, ఓబిని తీయడంలో ఆర్జీ–2 ఏరియా సింగరేణిలోనే మెరుగైన స్థానం సాధించడానికి నాతో పాటు అధికారులు, ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు సమిష్టిగా కృషిచేయడం వల్లనే ఇది సాధ్యమైందని కొనియాడారు. నిజాయితీగా కష్టపడి పనిచేస్తే దేవుడి ఆశీస్సులు కూడా ఉంటాయనడానికి ఏజీఎం రాముడు చెప్పిన టైటానిక్ షిప్ రియల్ స్టోరీని ఉదాహరణగా ప్రస్తావించారు. ఈ సంవత్సరం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకుంటామని, ఆ విధంగా ఉద్యోగులను ప్రోత్సహిస్తామని గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ–2 ఏరియా ఏఐటీయుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఏజీఎం మాలోత్ రాముడు, అధికార ప్రతినిధి అరవింద్ రావు, ఐఈడీ డీజీఎం చంద్రశేఖర్, సివిల్ డీజీఎం బాలరాజు, డీజీఎం రాంరెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మ ద్, డివైపియం వేణుగోపాల్, వంశీధర్, ఎస్టేట్ అధికారిని సునీత, క్వాలిటీ డిజిఎం సుభాష్, ఫైనాన్స్ డిజిఎం రాంచంద్ర, ఐటీ మేనేజర్ అశ్విని, ఎకౌంట్స్ ఆఫీసర్ హిమ వర్ష, శిరీష, జూనియర్ ఇన్ స్పెక్టర్ రాజయ్య, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు మోదీ కానుకగా బండి సంజయ్ సైకిళ్ల నుఅందజేయడం అభినందనీయం

**- స్కూల్లో వసతుల కల్పనకు కృషి చేస్తా - గాలిపల్లి సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి**

**సూర్య, ఇల్లంతకుంట**

చదువులకు నిరుపేదల కుటుంబాల విద్యార్థులు దూరంకాకుండా చూసేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ కానుకగా కరీంనగర్ ఎంపి, కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన సందర్భంగా శ్రీకారం చుట్టి కరీంనగర్ పార్లమెంటు పరిధిలో వున్న ప్రభుత్వ పాఠశాలల వున్న విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయడం, అందులో బాగాంగనే గాలిపల్లి లో విద్యార్థులకు అందజేయడం అభినందనీయమని గాలిపల్లి సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మండలం లోని గాలిపల్లి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా గ్రామ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమ సమావేశం ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ బద్దం శేఖర్



రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన అందుతుందని, విద్యార్థులకు అన్నీ విధాలా సౌకర్యాలు కల్పిస్తూ, కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను,పేద విద్యార్థులకు ఫీజులుచెల్లి స్తానడం వాటిని సద్వినియోగం చేసుకోని విద్యార్థులు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించేలా కష్టంతో కాకుండా ఇష్టంతో చదువాలన్నారు.పాఠశాలలో వుండి వున్న చిన్నచిన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్ లను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి,మండల విద్యాధికారి సి హెచ్ శ్రీనివాస్ గౌడ్,మండల బీజేపీ అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్,ఉప సర్పంచ్ రాగుల శ్రీకాంత్ గౌడ్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బట్టు పద్మ శ్రీనివాస్,జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు గజ్జెల శ్రీనివాస్, గ్రామ శక్తి కేంద్రం ఇంచార్జ్ సుధగోని శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు కోమటిరెడ్డి శ్రీనివాస్, మంత్రి అరుణ్,వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,అన్నాడి నిర్మల,బోలుమాల వరలక్ష్మి, కొట్టపల్లి పద్మ,కర్రావుల శ్రీకాంత్, బీజేపీ మహిళా నాయకురాలు ఏంద్ర ప్రమోద, సీనియర్ నాయకులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మండల కేంద్రంలో కమాన్‌పూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందిన రంగు సత్యనారాయణ గౌడ్ తో పాటు వార్డు సభ్యులైన మేడగోని సత్యమ్మ,కమ్మగోని మౌనిక,పంజా సాయిరాం లను గౌడ సంఘం నాయకులు,గౌడ సంఘం కుటుంబ సభ్యులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ప్రజల విశ్వాసంతో గెలుపొందిన ప్రజా ప్రతినిధులు గ్రామాభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుండాలని గౌడ సంఘం నాయకులు ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధిలో ఐక్యతతో పని చేయవలసిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్యాల రాంచంద్రం గౌడ్, మాజీ సర్పంచ్ మేడగోని కనుకమ్మ, కమాన్‌పూర్ ఎంఈఓ ఇల్లందుల విజయ్, సీనియర్ అసిస్టెంట్ ఎరుకల వంశీ, జూనియర్ అసిస్టెంట్ మర్కా శ్రీలత (కమాన్‌పూర్ ఎంపీడీవో ఆఫీస్) అటవీ శాఖకు చెందిన పల్లె రమేష్, గౌడ సంఘం అధ్యక్షుడు నగునూరి నర్సయ్య గౌడ్ తో పాటు గౌడ సంఘం నాయకులు, కమాన్‌పూర్ గౌడ సంఘం కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు.

## బదిలీ పై వెళుతున్నఉపాధ్యాయుడికి వీడ్కోలు

**సూర్య, కోరుట్ల రూరల్**

మండలంలోని కల్లూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత ప్రాథమిక పాఠశాలలో ఎస్ జి టి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శివరామకృష్ణ కు స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ పై దమ్మన్నపేట గ్రామానికి బదిలీకాగ అయిన ఆయన కు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దల పక్షాన ప్రధానోపాధ్యాయులు నరహరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. ఇటీవలే నూతనంగా ఎంపిక కాబడిన గ్రామ సర్పంచ్ లతా రమేష్, విచ్చేసి. ప్రమోషన్ పై వెళ్లిన ఉపాధ్యాయునికి. గౌరవంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య తో పాటు గ్రామ కార్యదర్శి సరిత, ఉపాధ్యాయ బృందం. విద్యార్థి విద్యార్థినిలు ఆయన చేసిన సేవల్ని కొనియాడారు. తదనంతరం వారికి చిరు జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో పుల్లూరు నర్సయ్య గౌడ్ , పాల్గొన్నారు.

## రాగినేడులో ప్రజా చైతన్య కార్యక్రమాలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాగినేడు గ్రామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పలు ప్రజా చైతన్య కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడినట్లు గ్రామ సర్పంచ్ సోమ కుమార్ తెలిపారు. పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామంలోని దేవాలయం, ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ సోమ కుమార్ మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధిలో శుభ్రత, పచ్చదనం, ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చగా ఉంచాలని" పిలుపునిచ్చారు. పారిశుద్ధ కార్మికుల సేవలు అమూల్యమని, వారి కృషి వల్లే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం కు శుభాకాంక్షలు తెలిపిన సిఅండ్ఎండి, ఈడి

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ని మర్యాదపూర్వకంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి. కృష్ణ భాస్కర్, సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) & చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న జాదవ్(ఐఆర్‌ఎస్) కలిసి బోకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి రూ.5 వేల విరాళం

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆల్ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కు సెంటినరీ కాలనీ కి చెందిన రిటైర్డ్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఇనుగాల లక్ష్మీనారాయణ విరాళం అందించారు. ఇటీవల జరిగిన అసోసియేషన్ ద్వితీయ ఆత్మీయ సమ్మేళనంలో అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య కు రూ.5 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా రియా సెక్యూరిటీ ఆఫీసర్ ఇనుగాల లక్ష్మీనారాయణ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ జే.వి దత్తాత్రేయులు, సి.ఎం.పి.ఎఫ్ కమిషనర్ హరి పవార్, అసిస్టెంట్ కమిషనర్ డా.కె.గోవర్ధన్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సురభి వెంకట ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పట్నం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వేగోళపు మల్లయ్య, చెల్కల జవహర్, రామిడి వెంకటేశ్వర్లు, తోట మొండయ్య, ఎండి రఫీ, రంగిశెట్టి వెంకన్న, పాలేటి ప్రసాద్, శేషు, చిట్యాల యాకుబ్, నూనె రాజేష్, కొప్పుల రవీందర్ రావు, పర్వ బక్కయ్య, గంధం సత్యనారాయణ, యాంసాని అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర వేడుకల్లో కరీంనగర్ పోలీసుల కఠిన నిఘా

## - ఒకే రాత్రిలో 281 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 281 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేశారు. అలాగే నంబర్ ప్లేట్ లేదా సరైన ధ్రువపత్రాలు లేని 224 వాహనాలను కమిషనరేట్ వ్యాప్తంగా సీజ్ చేశారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై కాంటాక్ట్ ఈ-చలాన్ 68 కేసులు (రూ.35,000), నాన్-కాంటాక్ట్ ఈ-చలాన్ 1025 కేసులు



(రూ.4,97,875) నమోదు చేయగా, మొత్తం 1267 కేసుల్లో రూ.6,24,920 జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ ప్రజల రక్షణే ప్రధాన లక్ష్యంగా పోలీసులు రాత్రంతా నిఘా కొనసాగించారని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసుల సమర్థవంతమైన చర్యల వల్ల నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా ముగిశాయని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించిన ప్రజలకు, అంకితభావంతో విధులు నిర్వహించిన పోలీస్ సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.



## బీజేపీ నేతల నూతన క్యాలెండర్ - 2026 ఆవిష్కరణ

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో గురువారం 26, 27వ వార్డులకు సంబంధించి నూతన క్యాలెండర్లను ఆ పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప రామకృష? ఆయా వార్డుల బీజేపీ నాయకులు మామిండ్ల లక్ష్మీరాజం, రేగుల శ్రీకాంత్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష? మాట్లాడుతూ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం సుఖ సంతోషాలతో ఉండాలని, శుభాలు కలగాలని శ్రీ రాజరాజేశ్వర స్వామిని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల బీజేపీ నేతలు మామిండ్ల లక్ష్మీరాజం, రేగుల శ్రీకాంత్ లకు శుభాకాంక్షలు తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణలో బిజెపి నాయకులు రేగుల మల్లికార్జున్, కుమ్మరి శంకర్, రాపెల్లి శ్రీధర్, కటకం శ్రీనివాస్, సంటి అంజిబాబు, సంటి మహేష్, అన్నం నర్సయ్యలు ఉన్నారు.

## ఆర్జీ-2 డివిజన్‌లో 100 శాతం బొగ్గు ఉత్పత్తి

**- జిఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలలో 65,84,600 టన్నులకు గాను 65,70,957 టన్నులతో 100 శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని, డిసెంబర్ మాసానికి గాను లక్ష్యాలలో 11,31,600 టన్నులకు గాను 10,57,106 టన్నులతో 93 శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని జిఎం బండి వెంకటయ్య తెలిపారు. ఓవర్ బర్డ్ తొలగింపు లక్ష్యాలలో డిసెంబర్ మాసానికి గాను కేటాయించిన 52,50,000 క్యూబిక్ మీటర్ల కు గాను 62,76,962 క్యూబిక్ మీటర్ల తో 120 శాతం, 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 4,30,00, 000 క్యూబిక్ మీటర్ల కు గాను 4,22,87,249 క్యూబిక్ మీటర్ల తో 98 శాతం ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని వారు తెలిపారు. అలాగే డిసెంబర్ 2025 నెలకు సంబంధించిన సెటిల్ చేయబడిన టెర్మినల్ ప్రయోజనాలు సీఎంపిఎఫ్-12, వితంతు పెన్షన్ -4, గ్రాట్యూటీ -13, ఎఫ్ బిఐఎస్ (ఎ)- 34, లైఫ్ కవర్ పథకం -6, హెచ్ బిఎల్ఆర్ఎస్-3, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు -6, ఎస్ఎల్ పిలు-187, వార్షిక ఇంక్రిమెంట్లు-37 ఇచ్చినట్టు తెలియజేశారు.

## ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, వేములవాడ**

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నా రు. అధ్యక్షుడిగా ఆరె రాజు, ఉపాధ్యక్షుడిగా లాలశంకర్, క్యాషియర్‌గా చొక్కాల రాజయ్య, ముఖ్య కార్యదర్శిగా పిట్టల బాబు, కార్యదర్శిగా ఆరె లక్ష్మణ్, సలహాదారునిగా చొక్కాల అనిల్,పెద్దమ్మ గుడి చైర్మన్‌గా ఆరె అనిల్, ఉపాధ్యక్షుడిగా కర్నాల గంగాధర్, సలహాదారులుగా లాల భద్రయ్య, గంగు సురేష్, గుమ్మడి భాస్కర్, చోక్కాల విజయ్‌లను గురువారం ముదిరాజ్ సంఘం సభ్యులు ఎన్నుకున్నారు.

## వెలిచాలలో ఘనంగా భీమ్ కోరేగావ్ విజయోత్సవం.

**సూర్య రామడుగు**



రాముడు మండలం వెలిచాల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 208 కోరేగావ్ విజయోత్సవ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వీర్ల నర్సింగరావు మాజీ సర్పంచ్ కాడే నర్సింగం బీఎస్పీ జోనల్ కోఆరి ్డనేటర్ కల్లేపల్లి రాజేందర్ స్థానిక నాయకులు అంబేద్కర్ సంఘము సభ్యులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆకుల లలిత దంపతులు

**సూర్య మాక్లూర్**



వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని మాజీ ఎమ్మెల్యే ఆకుల లలితరాఘవేందర్ దంపతులు గురువారం వేకువజామున వైకుంఠ ద్వారం ద్వారా శ్రీవారి దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం టీటీడీ అధికారులు తీర్థప్రసాదాలను అందించారు. నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే ఆకుల లలితరాఘవేందర్ తెలిపారు.

## అంబేద్కర్ మాల సంఘం వారి ఆధ్వర్యంలో భీమా కోరేగావ్

**- అమరవీరులకు ఘన నివాళులు..**

**సూర్య కామ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండలంలోని హాసాకొత్తూర్ గ్రామంలోని అంబేద్కర్ యువ జన మాల సంఘం కమిటీ వారి ఆధ్వర్యంలో గురువారం మాల కమిటీ హాల్ లో భీమా కోరేగావవ్ జనవరి 01,1818 సంవత్సరంలో జరిగిన చారిత్రక యుద్ధం,మహారాజ్ సైనికుల సహాయంతో బ్రిటిష్ దళాలు పిశ్వ సైన్యం సాధించిన విజయాన్ని స్మరించుకొని అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి అంబేద్కర్ నినాదాలు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం అధ్యక్షుడు శ్రీధర్, సెక్రటరీ శ్రీనివాస్, గంగాధర్, రమేష్, రంజిత్, క్రాంతి,అరుణ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## ఇంటి నిర్మాణాల్లో వేగపెంచాలి

**- ఎంపీడీఓ నరేష్**

**సూర్యలింగంపేట్**



ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల్లో వేగం పెంచాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎంపీడీవో నరేష్ సూచించారు. అయన గురువారం లింగంపేట్, మెంగారం,గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. బిస్మేట్,స్లాబ్ లెవెల్ వచ్చిన ఇంటి నిర్మాణలను త్వరతిగతిన పూర్తిచేసుకొంటె బిల్లులు తమ ఖాతలో జమ అవుతాయని లబ్ధిదారులకు తెలిపారు. వీరి వెంట పంచాయతి ఈవో శ్రావణ్ కుమార్,ఇందిరమ్మ లబ్ధిదారులు,తదితరులున్నారు.

## మల్కాపేట రామాలయం రామనామస్మరణతో మార్మోగింది

**సూర్య కోనరావుపేట**



నూతన సంవత్సర శుభారంభాన్ని పురస్కరించుకుని కోనరావుపేట మండలం మల్కాపేట గ్రామంలోని శ్రీకోదండరామాలయం రామాలయం రామనామ స్మరణతో మార్మోగింది. గురువారం తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు పోటెత్తి కోదండరాముని దర్శించుకుని ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించారు. జిల్లా నలుమూలలతో పాటు పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. జై శ్రీరామ్ నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగగా, పుష్పాలంకరణలతో ప్రత్యేకంగా అలంకరించిన కోదండరాముడు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాడు. నూతన సంవత్సరంలో సుఖశాంతులు, సమృద్ధి ప్రసాదించాలని భక్తులు హృదయపూర్వకంగా ప్రార్థించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేపట్టడంతో కార్యక్రమం ప్రశాంతంగా సాగింది. భక్తుల రాకతో మల్కపేట గ్రామం భక్తిసందడితో కళకళలాడింది.

## కష్టపడి పని చేసే వారికి గుర్తింపు తప్పకుండా వస్తుంది

**- పతకాలకి ఎంపికైన పోలీస్ అదికారులను అభినందించిన ఎస్పీ**

**సూర్య జగిత్యాల**



విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు సరైన సమయంలో సరైన గుర్తింపు దానంతటదే వస్తుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఉత్తమ సేవా, సేవ పథకాలు ఎంపిక అయిన జిల్లాలోని 15 మంది పోలీస్ అదికారుల ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. ప్రతి పోలీస్ అధికారి చట్టపరిధిలో ప్రజలకు సేవలందించడంతో పాటు నీతినీజాయితో విధులు నిర్వహించడం ద్వారా ప్రజల గుర్తింపుతో పాటు ప్రభుత్వ గుర్తింపు వుంటుందని. అధే విధంగా తోటి పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తారని, విధుల్లో రాణించడం ద్వారా పోందిన పతకాలు మన జీవితం మధురస్మృతులుగా నిలిచిపోతాయని తెలిపారు.

## జాయింట్ కమిషనర్ను కలిసిన ముజాహిద్ హుస్సేన్

**సూర్య, హుజూరాబాద్**



ఉమ్మడి జిల్లాల వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ ఎన్ గోపాల్ ను గురువారం తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. పలు ఉద్యోగుల సమస్యల పరిష్కారం గురించి ఆయనకు విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పనుల శాఖ అసిస్టెంట్ కమిషనర్లు చరణ్ కే కవిత గౌతమ్ సిద్ధార్థ రమణ శైలజ మేనేజర్ మాదయ్య , నాయకులు జగన్మోహన్ రెడ్డి ఎన్వి రమేష్ ప్రవీణ్ రెడ్డి అనిల్ రావు మహమ్మద్సలావుద్దీన్ శ్రీనివాస్ కృషవేణి విషు అనిత, హుస్సేన్ తిరుపతి కిరణ్ రాజా డి సి టి ఓ లు తిరుపతి శ్రీనివాస్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్లకు యువత సన్మానం

**సూర్య బోయినపల్లి**

మండలం తడగొండ నూత న గ్రామ సర్పంచ్ ఉయ్యా ల శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ చేపూరి వెంకటేష్ ని గురువారం మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువతో సన్మానించి బొకే అందజేసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పిన యువనాయకులు. యువతకు అందుబాటులో ఉంటూ మీ భవిష్యత్తుకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో సమీర్ సోనూ, వివేక్, రవి, తిరుపతి, చిన్ను, ఉయ్యాల నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.